శేరిలింగంపల్లిని రూ.9 వేల కోట్లతో అభివృద్ధి చేశాం

బీఆర్‌ఎస్ అభ్యర్థి ఆరికెపూడి గాంధీ



శంకర్ నగర్‌లో ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ



హుడా ట్రేడ్ సెంటర్ కాలనీలో ప్రచారంలో పాల్గొన్న గాంధీ సతీమణి శ్యామలాదేవి, కూతురు, కొడుకు, కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ తదితరులు

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లిలో రూ.9 వేల కోట్లతో అభివృద్ధి పనులు చేశామని ప్రభుత్వ విప్ ఆరికెపూడి గాంధీ తెలిపారు.శుక్రవారం రాత్రి శేరిలింగంపల్లి గుల్‌మొహర్‌పార్కు కాలనీ, డోయన్స్ కాలనీ, మేరీ గోల్డ్ కమ్యూనిటీ, డైమండ్ ఓక్స్ అపార్టుమెంట్ వాసులతో కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబలతో కలిసి ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు బంగారు తెలంగాణ కోసం నిరంతం కృషి చేస్తున్నారని, మహిళలు, మైనార్టీలు, అన్ని వర్గాల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల వాసులు మాట్లాడుతూ బీఆర్‌ఎస్ అభ్యర్థి గాంధీని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సుబ్బారావు, మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, గుల్‌మొహర్‌పార్కు కాలనీ అధ్యక్షులు షేక్ ఖాసీం, బీఆర్‌ఎస్ నాయకులు సత్యనారాయణరెడ్డి, మంత్రిప్రగడ సత్యనారాయణరావు, రాజుయాదవ్, గణేష్ ముదిరాజ్, కాలనీ వాసులు ప్రభాకర చారీ, మోహన్‌రావు, శరత్, భవానీ ప్రసాద్, బీఆర్‌ఎస్ నాయకులు చింతకింది రవీందర్ గౌడ్, పద్మారావు, మల్లేష్ యాదవ్, మల్లేష్ గౌడ్, శ్రీనివాస్, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హుడా ట్రేడ్ సెంటర్ కాలనీలో..

శేరిలింగంపల్లి హుడా ట్రేడ్ సెంటర్ కాలనీలో ప్రభుత్వ విప్ ఆరికెపూడి గాంధీ సతీమణి శ్యామల దేవి, కుమారుడు పృథ్వీ గాంధీ, కోడలు భార్గవి, కూతురు ప్రణీత గాంధీలు స్థానిక కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్‌తో కలిసి శుక్రవారం ఇంటింటి ప్రచారం చేశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ మ్యానిఫెస్టో కరపత్రాలు అందజేస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.

మరోసారి విజయం ఖాయం

రాయదుర్గం: బీఆర్‌ఎస్ పార్టీ శేరిలింగంపల్లిలో మరోసారి విజయం సాధించడం ఖాయమని గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ధీమా వ్యక్తం చేశారు. గచ్చిబౌలి డివిజన్ మధురానగర్‌లో శేరిలింగంపల్లి బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి ఆరెకపూడి గాంధీని గెలిపించాలని కోరుతూ శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గచ్చిబౌలి డివిజన్‌లో గత తొమ్మిదేళ్ళ కాలంలో అనేక అభివృద్ధి పనులు చేశామన్నారు. అంతకుముందు స్థానిక ఎదురుగడ్డ మైసమ్మ ఆలయంలో బీఆర్‌ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. బీఆర్‌ఎస్ నాయకులు గణేష్‌ముదిరాజ్, రాజునాయక్, చెన్నంరాజు, నరేష్, సతీష్,రాజుముదిరాజ్, జగదీశ్,రమేష్‌గౌడ్, నారాయణ, గోవింద్, తదితరులు పాల్గొన్నారు.



హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలో.. పార్టీలో చేరిక

ఇంటింటి ప్రచారం..

మియాపూర్ : శేరిలింగంపల్లి బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే గాంధీని భారీ మెజార్టీతో గెలిపించి సీఎం కేసీఆర్‌కు కానుకగా ఇద్దామని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని ఆర్‌బీఆర్ టవర్స్, ఎస్ఆర్ ఎస్టేట్, వీడియా కాలనీ,ఎఫ్‌సీఐ కాలనీ, హమన్ కాలనీ, చిరంజీవి కాలనీలలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కాలనీ, అపార్ట్‌మెంట్‌లలో ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

మంచి పనులెన్నో చేశా...ఆశీర్వదించండి

హఫీజ్‌పేట్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మంచి పనులెన్నో చేశానని, మరోసారి తనను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కోరారు. శుక్రవారం చందానగర్ డివిజన్ పరిధిలోని శంకర్‌నగర్‌లోని శ్రీ సిద్ధి వినాయక దేవాలయంలో స్థానిక కార్పొరేటర్ మంజుల రఘునాథ్‌రెడ్డితో కలిసి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శంకర్ కాలనీలో ఇంటింటికీ తిరుగుతూ సీఎం కేసీఆర్ అందిస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. బీఆర్‌ఎస్‌ను భారీ మెజారీతో గెలిపించాలని కోరారు. రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామన్నారు. పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని, శ్రీరామరక్ష అని అన్నారు. యువత అంతా బీఆర్‌ఎస్ పార్టీ వైపు చూస్తున్నారని, వారందరికి అండగా నిలబడతామన్నారు. సంక్షేమ పథకాలే పార్టీని గెలిపిస్తాయన్నారు. ప్రజలందరికి అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు

హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని జనప్రియనగర్, గంగారం గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, యువకులు శుక్రవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే గాంధీ నివాసంలో వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని, యువత పెద్ద సంఖ్యలో పార్టీ తీర్థం పుచ్చుకోవడం సంతోషమన్నారు. ఎన్నికల్లో సైనికుల్లా పని చేసి బీఆర్‌ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గౌతమ్ గౌడ్, ఉరిటి వెంకట్రావు, జ్ఞానేశ్వర్, రాజు, భగత్, గోపి, శ్రవణ్, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

చివరి రోజు 16 నామినేషన్లు

- నామినేషన్ వేసిన బీజేపీ అభ్యర్థి రవికుమార్ యాదవ్
- 41కి చేరిన నామినేషన్ల సంఖ్య



బీ ఫారంతో నామినేషన్ పత్రాలు అందిస్తున్న రవికుమార్‌యాదవ్

గచ్చిబౌలి: శేరిలింగంపల్లి నియోజకవర్గంలో చివరి రోజు 16 మంది నామినేషన్లు వేశారు. మొత్తం నామినేషన్ల సంఖ్య 41కి చేరింది. బీజేపీ అభ్యర్థి ఎం.రవికుమార్ యాదవ్ ర్యాలీగా వచ్చి బీ ఫారంతో నామినేషన్ దాఖలు చేశారు. ఆయన భార్య హరిణి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు. ఆల్ ఇండియా మహిళ ఎంపవర్‌మెంట్ పార్టీ అభ్యర్థిగా డి.ఇమామ్ హుస్సేన్, నవరంగ్ కాంగ్రెస్ అభ్యర్థిగా మహ్మద్ గౌస్, యుగ తులసి పార్టీ అభ్యర్థిగా నర్రా సాయి కుమార్, బీఆర్‌ఎస్‌పీ అభ్యర్థిగా మాదిగ శామ్యూల్, ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థిగా నెమ్మడి శ్రవణ్ కుమార్, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిగా వెలిచెట్టి ప్రసాద్, దళిత బహుజన పార్టీ అభ్యర్థిగా అర్శల రాజు, అలయెన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ అభ్యర్థిగా ఆకుల చంద్రశేఖర్ యాదవ్, స్వతంత్ర అభ్యర్థులుగా షేక్ ఫరూఖ్, శ్రీరాములు రవి తేజ, నంది మండలం వేణు, యు.రవీందర్, కఠారి రాజ మహేంద్ర, దొడ్ల విజయ్ కుమార్ తదితరులు నామినేషన్ పత్రాలను ఆర్‌ఓ శ్రీనివాస్‌రెడ్డికి అందజేశారు. బీజేపీ అభ్యర్థి ఎం.రవి కుమార్‌యాదవ్ తన తండ్రి, మాజీ ఎమ్మెల్యే భిక్షపతి యాదవ్, మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డితో కలిసి నామినేషన్ వేశారు.నేడు 16 మంది నామినేషన్ పత్రాలు దాఖలు చేశారని, నామినేషన్ల సంఖ్య 41కి చేరిందని ఆర్‌ఓ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

జంగ్ తెలంగాణ 2023

కారు గుర్తుకు ఓటు వేయాలి



అల్విన్‌కాలనీ: శేరిలింగంపల్లి బీఆర్‌యస్ అభ్యర్థి అరెకపూడి గాంధీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటి ప్రచారం చేశారు. డివిజన్ పరిధిలోని జన్మభూమి కాలనీ, శివమ్మ కాలనీ, కమలమ్మ కాలనీ, మహవీర్‌నగర్, దత్తాత్రేయ కాలనీ, మహాత్మాగాంధీనగర్, ఖాజానగర్‌లలో ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకే ఓటు వేయాలని పిలుపునిచ్చారు. బీఆర్‌ఎస్ చేసిన అభివృద్ధి గురించి వివరించారు. కార్యక్రమంలో బీఆర్‌యస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అనుబంధ, బస్తీ కమిటీ నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బీఆర్‌యస్‌లో చేరికలు

భాగ్యనగర్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని శ్రీరాంనగర్‌కి చెందిన యువత బీఆర్‌యస్ పార్టీ నాయకులు శ్రీకర్, కుమార్, స్వామి, మహేష్‌ల ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వీరికి హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు శుక్రవారం గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదర్‌నగర్ డివిజన్‌లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీ ఖాళీ అయిందని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో శివ, కరుణాకర్, సాయికిషోర్, నర్సింహ, యుగేందర్, మహేందర్, కిరణ్, భువనేశ్వర్, పూర్ణ సాయి, అరుణ్ కుమార్, అజయ్‌కుమార్, విజయ్‌కుమార్ తదితరులు ఉన్నారు.



ఓటుహక్కుపై అవగాహన కల్పిస్తున్న శేరిలింగంపల్లి సహాయ రిటర్నింగ్ అధికారి సుస్మిత



ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

విధిగా ఓటు వేయాలి

- శేరిలింగంపల్లి సహాయ రిటర్నింగ్ అధికారి సుస్మిత

రాయదుర్గం: తాము ఓటు వేస్తూ ఇతరులు కూడా ఓటేసేలా చూడాలని శేరిలింగంపల్లి సహాయ రిటర్నింగ్ అధికారి సుస్మిత సూచించారు. రాయదుర్గంలోని గవర్నమెంట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లెదర్ టెక్నాలజీలో శుక్రవారం జీహెచ్‌ఎంసీ అధికారులు ఓటింగ్ ప్రాముఖ్యత, వినియోగంపై విద్యార్థులు, అధ్యాపకులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటు పౌరులందరికీ ప్రాథమిక హక్కు అని పేర్కొన్నారు. తాము ఓటు వేస్తామని, తమ తోటివారు, ఇంట్లోని, పరిసరాల్లోని వారంతా ఓటు వేసేలా చూస్తామని ప్రతిజ్ఞ చేయించారు. జీఐఎల్‌టీ ప్రిన్సిపల్ ఎస్ ఇక్బాల్‌హుస్సేన్, అధ్యాపకురాలు అరుణకుమారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నోడల్ అధికారులు ఉషారాణి, మల్లేశ్వరి, ఇతర జీహెచ్‌ఎంసీ అధికారులు, ఉద్యోగులు, జీఐఎల్‌టీ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

‘థండర్’.. హుషార్



సాక్షి, సిటీబ్యూరో: కీ బోర్డుపై వేళ్లను నృత్యం చేయించే టెక్ యూత్...తామే నృత్యాలు చేసి అలరించారు. సాంకేతికతకు సానబట్టే పనికి విరామంగా తమలోని కళలకు సాన బట్టారు. నగరానికి చెందిన సాఫ్ట్‌వేర్ కంపెనీ థండర్ సాఫ్ట్ ఇండియా 5వ వార్షికోత్సవ వేడుకలు గచ్చిబౌలిలోని షెరటాన్ హోటల్‌లో జరిగాయి. ఈ సందర్భంగా సంస్థ ఉద్యోగులు నృత్యాలు, ఆటపాటలతో అలరించారు. కార్యక్రమంలో టాటా పవర్ మైక్రోగ్రిడ్స్ లిమిటెడ్ చైర్మన్ రామకృష్ణ సాట్లూరి పాల్గొన్నారు. థండర్ సాఫ్ట్ ఇండియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సుధారాణి పిళ్లై అధ్యక్షత వహించారు.

రంగనాథుడికి కార్పొరేటర్ ప్రత్యేక పూజలు

రాయదుర్గం: బీజేపీ శేరిలింగంపల్లి అభ్యర్థిగా రవికుమార్‌యాదవ్ నామినేషన్ వేయనున్న సందర్భంగా గోపన్‌పల్లిలోని రంగనాథ స్వామి ఆలయంలోగచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. బీజేపీ అభ్యర్థి విజయం సాధించాలని స్వామి వారిని దర్శించుకుని బయలుదేరారు.

విద్యుదాఘాతంతో యువకుడు మృతి



మియాపూర్ : విద్యుదాఘాతంతో యువకుడు మృతి చెందిన సంఘటన మియపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లా అన్వాడ మండలం ఇబ్రహీంబాగ్ గ్రామానికి చెందిన వెంకటయ్య, వెంకటమ్మ దంపతుల కుమారుడు మల్లేష్(24)మియాపూర్‌లో హై వింగ్ బిజినెస్ సొల్యూషన్ కంపెనీలో గత 9 నెలలుగా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో గురువారం సాయంత్రం పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. మృతుడు మల్లేష్ కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

విద్యార్థులు, పరిశోధకులు దేశాభివృద్ధికి కృషి చేయాలి

కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి డాక్టర్ సుభాష్ సర్కార్



కేంద్ర మంత్రి సుభాష్ సర్కార్‌కు జ్ఞాపికను అందిస్తున్న వీసీ ఐనుల్ హసన్

రాయదుర్గం: విద్యార్థులు, పరిశోధకులు దేశ ఆర్థిక, సామాజిక అభివృద్ధికి కృషి చేయాలని కేంద్ర విద్యా శాఖ సహాయ మంత్రి డాక్టర్ సుభాష్ సర్కార్ పేర్కొన్నారు. గచ్చిబౌలిలోని మనూలో ఆజాద్ స్మారక ఉపన్యాస కార్యక్రమంను శుక్రవారం నిర్వహించారు.వీసీ ఐనుల్ హసన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మౌలానా ఆజాద్ బహుముఖ ప్రజ్ఞాశాలి అని అభివర్ణించారు. ఎన్ఈపి-2020 శక్తివంతమైన యువతరానికి శిక్షణ ఇవ్వడమే ప్రధాని యొక్క కొత్త విద్యా విధానమని ఆయన అన్నారు.ఈ విద్యా విధానం కింద భారతీయ భాషలను ప్రోత్సహించడం అనేది కేంద్రం యొక్క ప్రధాన ప్రాధాన్యత అన్నారు. అనంతరం కేంద్ర మంత్రిని వీసీ సత్కరించి మొమెంటోను అందించారు. అనంతరం న్యూఢిల్లీలోని బీఆర్ అంబేద్కర్ యూనివర్శిటీ మాజీ వీసీ ప్రొఫెసర్ సలీల్‌మిశ్రా ప్రసంగించారు. ప్రొఫెసర్లు, అధ్యాపకులు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీవీబీ పబ్లిక్ స్కూల్‌లో స్నేహ సమ్మేళన్



సాక్షి సిటీబ్యూరో: బీహెచ్‌ఈఎల్‌లోని బీవీబీ పబ్లిక్ స్కూల్‌లో శుక్రవారం దీపావళి వేడుకల్లో భాగంగా స్నేహ సమ్మేళన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని పాఠశాల హైదరాబాద్ కేంద్ర వైస్ చైర్మన్ గోపాలకృష్ణ ప్రారంభించారు. గౌరవ అతిథి శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ ఉమ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థి రవికుమార్ యాదవ్ నామినేషన్ ర్యాలీ



గచ్చిబౌలి: చివరిరోజు నామినేషన్ వేసిన శేరిలింగంపల్లి బీజేపీ అభ్యర్థి ఎం.రవికుమార్ యాదవ్ భారీ ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు మసీద్‌బండలోని బీజేపీ కార్యాలయం నుంచి ర్యాలీ ప్రారంభమయ్యింది. మసీద్‌బండలోని ఆంజనేయస్వామి ఆలయంలో పూజ అనంతరం మధ్యాహ్నం 1 గంటకు శేరిలింగంపల్లి ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వెళ్లారు. గుల్‌మొహర్ కాలనీ, లింగంపల్లి ఓల్డ్ విలేజ్, తారానగర్, వేంకుంట, చందానగర్, మదీనాగూడ, టాకీటౌన్, హైదర్‌నగర్, రాఘవరెడ్డి గార్డెన్స్, ఎల్లమ్మ బండ, అల్విన్ కాలనీ, ఆస్‌బెస్టాస్ కాలనీ వరకు ర్యాలీ సాగింది.

పేద ప్రజలు కనిపించడం లేదు : కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి పేద ప్రజలు కనిపించడంలేదని మాజీ ఎంపీ, బీజేపీ సీనియర్ నాయకులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. కేబుల్ బ్రిడ్జి, రోడ్లు చూపించి అభివృద్ధి అంటున్నారని విమర్శించారు. బస్తీలలో రోడ్లు , డ్రైనేజీ ఎలా ఉందో అదే నిజమైన అభివృద్ధి అన్నారు. శేరిలింగంపల్లి బీజేపీ అభ్యర్థి రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ విద్య, వైద్యానికి ఏమి చేశారని ఆయన ప్రశ్నించారు. శేరిలింగంపల్లిలో 7 లక్షలకు పైగా ఓటర్లు ఉంటే ఒక్క కొండాపూర్ జిల్లా ఆస్పత్రి ఉందన్నారు. తొమ్మిదేళ్లలో ఒక్క ప్రభుత్వ స్కూల్, మెడికల్ కాలేజీ, డిగ్రీ కాలేజీలు రాలేదన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే విద్య, వైద్యానికి పెద్ద పీట వేస్తామన్నారు.

మీ బిడ్డగా సేవలందిస్తా

- కార్మికరంగం నుంచి జీవితాన్ని ప్రారంభించా
- ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా
- కాంగ్రెస్, బీజేపీల హామీలు నమ్మొద్దు
- బీఆర్‌ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి



స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ సభ్యులతో ఎమ్మెల్యే అభ్యర్థి మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు: రాబోయే ఎన్నికల్లో మీ బిడ్డగా ఆశీర్వదించి మరోసారి గెలిపిస్తే చివరిశ్వాస వరకూ మీ సేవకుడిగా పనిచేస్తానని బీఆర్‌ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరులో శుక్రవారం తెలంగాణ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. కార్మిక రంగం నుంచి రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన తనకు కార్మికులు, పరిశ్రమల యజమాన్యాల సమస్యలపై పూర్తి అవగాహన ఉందన్నారు. ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామికవాడగా పేరొందిన పటాన్‌చెరులో చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటుకు ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. అనంతరం తెలంగాణ ఇండస్ట్రియల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్‌ఎస్ విజయానికి సంపూర్ణ సహకారం అందిస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, అమీన్‌పూర్ జెడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి, పరిశ్రమల సంఘం ప్రతినిధులు గోపాలరావు, ఆనందరెడ్డి, అమరేందర్‌రెడ్డి, రాజేశ్వర్, ఐలా అధ్యక్షుడు రమేష్, మాజీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, బసిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, రంజిత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి పెద్దపీట

పటాన్‌చెరు టౌన్: ఉనికి కోల్పోతున్న కులవృత్తులకు జీవం పోసిన మహోన్నత నాయకుడు సీఎం కేసీఆర్ అని శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు మండలంలోని పాటి గ్రామ పరిధిలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి విశ్వబ్రాహ్మణుల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ బంధు పథకం ద్వారా కులవృత్తులకు నేరుగా రూ.లక్ష సహాయం అందించడమే కాకుండా సంక్షేమ పథకాల అమలులో బీసీలకు పెద్దపీట వేస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి, కార్పొరేటర్లు మెట్టు కుమార్‌యాదవ్, పుష్ప, మాజీ కార్పొరేటర్లు సపానదేవ్, శంకర్‌యాదవ్, శ్రీధర్‌చారి, వడ్ల కాలప్పచారి, చంద్రశేఖర్‌చారి తదితరులు పాల్గొన్నారు.

తెల్లాపూర్ వడ్డెర సంఘం ఏకగ్రీవ తీర్మానం..

రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెల్లాపూర్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన వడ్డెర సంక్షేమ సంఘం సమావేశానికి ఎమ్మెల్యే అభ్యర్థి మహిపాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిపాల్‌రెడ్డికి మద్దతు తెలియజేస్తూ తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని వడ్డెర సంక్షేమ సంఘం ఏకగ్రీవంగా తీర్మానం ప్రకటించింది. అనంతరం మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ వడ్డెరల సంక్షేమానికి పెద్దపీట వేసిన ఏకైక పార్టీ బీఆర్‌ఎస్ మాత్రమేనని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ లలితాసోమిరెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు దేవేందర్‌యాదవ్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులు యాదయ్య, రాకేష్, జిల్లా అధ్యక్షులు లింగయ్య, శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే పారదర్శక పాలన

రామచంద్రాపురం(పటాన్‌చెరు): సీఎం కేసీఆర్ నాయకత్వంలో అవినీతికి తావు లేకుండా పూర్తి పారదర్శకతతో పరిపాలన అందిస్తున్నామని ఎమ్మెల్యే అభ్యర్థి మహిపాల్‌రెడ్డి అన్నారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని స్నేహలేక్ వ్యూ అపార్ట్‌మెంట్స్, 1, 2, 3 వార్డుల్లో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమంపై శ్రద్ధలేని ప్రతిపక్షాలు కేవలం సీట్లను అమ్ముకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నాయని విమర్శించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, కార్పొరేటర్లు పుష్ప, సింధురెడ్డి, మాజీ కార్పొరేటర్ అంజయ్య, పార్టీ సర్కిల్ అధ్యక్షుడు పరమేష్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గజమాలతో ఎమ్మెల్యే అభ్యర్థి మహిపాల్‌రెడ్డిని సన్మానిస్తున్న విశ్వబ్రాహ్మణులు



ప్రచారం నిర్వహిస్తున్న మహిపాల్‌రెడ్డి, నాయకులు

మంగంపేటలో ఇంటింటి ప్రచారం

జిన్నారం(పటాన్‌చెరు): మండల పరిధిలోని మంగంపేట గ్రామంలో మాజీ సర్పంచ్ మాచబోయిన మల్లేశం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి మహిపాల్ రెడ్డికి మద్దతుగా శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ ప్రభాకర్, రాష్ట్ర నాయకులు వెంకటేశంగౌడ్, సర్పంచ్ రూపేరావు నరేందర్, ఉపసర్పంచ్ నక్క నాగరాజు, నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ శేరిలింగంపల్లి ఇన్‌చార్జిగా నాగేంద్రబాబు

అల్విన్‌కాలనీ: ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి బోయిడి నాగేంద్రబాబును కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం, హనుమకొండ జిల్లా ఇన్‌చార్జిగా శుక్రవారం నియమితులయ్యారు. తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్‌యుఐ ఇన్‌చార్జి అక్షయ లక్రా, అధ్యక్షులు డా.వెంకట్ నర్సింగ్‌రావు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాగేంద్రబాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి పదవిని ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటా

- గజ్జెల యోగానంద్

గచ్చిబౌలి: బీజేపీ అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉంటానని శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే, బీజేపీ సీనియర్ నాయకులు గజ్జెల యోగానంద్ స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తన వైఖరిని స్పష్టం చేశారు. ప్రజల జీవితాల్లో అర్థవంతమైన మార్పును తీసుకురావడానికి అవిశ్రాంతంగా పని చేయడానికి సిద్ధంగా ఉన్నానని ఆయన ప్రకటించారు. గజ్జెల యోగానంద్ శేరిలింగంపల్లి బీజేపీ టికెట్ కోసం చివరి క్షణం వరకు పోటీ పడ్డారు. అభ్యర్థిగా రవికుమార్ యాదవ్‌ను ప్రకటించడంతో శుక్రవారం ఇండిపెండెంట్ అభ్యర్థిగా యోగానంద్ నామినేషన్ వేస్తారని ప్రచారం జరిగింది. కానీ నియోజకవర్గం ముఖ్య నాయకులు, అనుచరులతో సమావేశమై చర్చించి పార్టీ నిర్ణయానికి కట్టుబడి పని చేస్తానని ప్రకటించారు.